## మద్దాలి బాబులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 10**

పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు మద్దాలి రామకృష్ణ తండ్రి బాబులు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్స పొంది చందానగర్ లోని వారి నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారని తెలుసుకున్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం సాయంత్రం రామకృష్ణ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## పల్లెకు పోదాం కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడిశెట్టి శ్రీను.

తూర్పు కట్టాకింద పల్లిలో గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం





**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్10.**

రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు గ్రామ, పట్టణ స్థాయిలో నిర్వహిస్తున్న గాంవ్ ఛలో బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమం ఇంఛార్జ్ గా పామూరు మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను గురువారం మండలం లోని తూర్పు కట్టాకింద పల్లి గ్రామంలో సందర్శించారు. ముందుగా 286 బూత్ అధ్యక్షుడి ఇంటి పైన జెండా ను ఎగురవేశారు. అనంతరం రాముల వారి గుడి ప్రాంగణంలో స్వచ్ఛా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయం, అంగన్ వాడి కేంద్రం లను సందర్శించి నిరుపయోగంగా వున్న ఆయుష్మాన్ భారత్ హెల్త్ మరియు వెల్నెస్ సెంటర్ భవనాలను పరిశీలించారు. గ్రామ సచివాలయం వద్ద రచ్చబండలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో286 బూత్ ఇంచార్జి నీరుకట్టు రవి, అన్వేష్, వేణుగోపాల్, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తీర గ్రామాలకు త్రాగునీరు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 10:**

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో తీర గ్రామాలకు త్రాగునీరు అందించారు. గురువారం కోడూరు మండలం చింతకోళ్ళ, బసవవానిపాలెం గ్రామాలకు మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేశారు. వేసవి నేపథ్యంలో తీరప్రాంత గ్రామాల ప్రజలు ఎదుర్కొనే త్రాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత త్రాగునీరు సరఫరా చేశారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

# పలువురికి బుర్రా పరామర్శ





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 10**

నియోజకవర్గంలోని పలువురిని గురువారం బుర్ర మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. పట్టణం లోని 26వ వార్డు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు చెక్కా సింగయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్య చికిత్స అనంతరం తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ సింగయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. పూర్తిగా తగ్గినంతవరకు విశ్రాంతి తీసుకుని ఎప్పటిలాగే యాక్టివ్ గా తిరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్సీపీ కార్యకర్త సింగోతు శ్రీను ఇటువలె మరణించడం జరిగింది. ఉలవపాడు మండలం కరేడు (చైతన్య నగర్) కు వెళ్లి కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. పోకూరు సత్యనారాయణ (మాజీ డీలర్) ఇటీవలే



మరణించడం జరిగింది. గురువారం ఉలవపాడు మండలం కరేడు గ్రామం కు వెళ్లి మరణించిన సత్యం కుటుంబసభ్యులు అయిన పోకూరి వినయ్ మరియు పోకూరి శ్రీలక్ష్మి (ఎంపీటీసీ) మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. మధుసూదన్ యాదవ్ వెంట వెంట వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తోకల కొండయ్య, షేక్ రఫీ, గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, యద్ల మాధవరెడ్డి, రహీం తదితర వైసిపి నాయకులు ఉన్నారు.

# కలవర పెడుతున్న ఉరుములు మెరుపులు

గత గురు వారం మూడు గ్రామాల వెలుపల పడిన పిడుగులు.

రెండు గ్రామాలలో పిడుగుపాటు గురై మూడు గేదెలు మృతి.

భారీ వర్షం పెనుగాలులకు దెబ్బతిన్న ఉద్యానవన పంటలు.

మళ్లీ గురువారం రాత్రి ప్రారంభమైన ఉరుములు మెరుపులు -ఆందోళన చెందుతున్న ప్రజలు.

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 10**

వారం రోజుల క్రితం కొమరోలు మండలంలో ఉరుములు మెరుపులతో మారిన వాతావరణం ఆ సందర్భంగా పడిన పిడుగుల ప్రభావాలను మర్చిపోకముందే మళ్లీ గురువారం రాత్రి 8 గంటల నుంచి వాతావరణం పూర్తిగా మారిపోయి ఆకాశం ఉరుములు మెరుపులతో నిండిపోయింది. దీనితో మళ్లీ ఎలాంటి ఉపద్రవాలు సంభవిస్తాయోనని ప్రజలు కలవర పడుతున్నారు. గత గురువారం రాత్రి కొమరోలు మండలం మదవపల్లి సమీపంలో ,ఇడమకల్లు సమీపంలో , గుంతపల్లి పరిసర ప్రాంతాలలో పిడుగులు పడ్డాయి. పిడుగుల ప్రభావానికి గురై మధవపల్లి గ్రామంలో ఒక గేదే మృతి చెందగా ,ఎడమకల్లు



గ్రామంలో ఒకే రైతుకు చెందిన రెండు గేదెలు మృతి చెందాయి .ఆ సంఘటనలు మర్చిపోకముందే సరిగ్గా వారం రోజుల తర్వాత మళ్లీ గురువారం రాత్రి ఉరుములు మెరుపులు ప్రారంభమయ్యాయి. ఆకాశం మేఘాలతో నిండి ఉండి, భారీ వర్ష సూచన తలపిస్తున్నది. గత వారంలో వీచిన పెనుగాలులకు ఉరుములు మెరుపుల భారీ వర్షం దాటికి ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి .దీనితో రైతులు తీవ్రంగా నష్టపోయి కోలుకోలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. గురువారం రాత్రి వాతావరణం లో వచ్చిన మార్పు తో రైతులు మరింత కలవర పడుతున్నారు.

## సాయితత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి

మానుగుంట మహీధర్ రెడ్డి



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 10**

సాయితత్వాన్ని అందరూ ముందుకు తీసుకెళ్లాలని మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. ఆంధ్ర రాష్ట్ర శ్రీ షిరిడి సాయి ధర్మ పరిరక్షణ సేవా సొసైటీ గౌరవ అధ్యక్షులుగా మానుగుంట మహీధర్ రెడ్డి ఎన్నికవ్వడంతో గురువారం ఆయన అనుచరులు మహీధర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహీధర్ రెడ్డి మాట్లాడుతూ సాయి తత్వాన్ని అందరూ ఆచరించే విధంగా ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. అందరూ ఆధ్యాత్మికతవైపు అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి హరిబాబు, తొట్టెంపూడి శ్రీనివాసులు, కుమ్మర బ్రహ్మయ్య, గంగవరపు వెంకటరావు, ఇంటూరి మాధవరావు, ఎల్. శ్రీనివాసులరెడ్డి, గోసల వెంకారెడ్డి, పబ్బిశెట్టి శివ, ఉన్నం వెంకటేశ్వర్లు, రామకృష్ణారెడ్డి, మాలకొండా రెడ్డి తదితరులు ఉన్నారు.

# కొమరోలులో ముమ్మరంగా వాహనాలు తనిఖీ

-ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు

-సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు ఈ చలానాలు విధించిన ఎస్సై నాగరాజు.

-ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ప్రయాణించాలి

-హెల్మెట్ లేని వాహనదారులకు, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానాలు తప్పవు -ఎస్సై నాగరాజు హెచ్చరిక.




**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 10**

కొమరోలు లోని ఆంజనేయస్వామి ఆలయ కూడలిలో గురువారం సాయంత్రం కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. ఆ సందర్భంగా గతంలో



పట్టుబడి విధించిన చలానాలను చెల్లించని వాహనాలపై ప్రత్యేక దృష్టికి పెట్టి వారు ఈ చలనాలు చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఆ సందర్భంగా ఐదుగురికి ఈ చలానాలు విధించామని పోలీసు తెలిపారు. కాగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ప్రయాణించాలని, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధిస్తామని ఎస్సై నాగరాజు హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు. నిర్లక్ష్యాన్ని, తొందరపాటును విడనాడి పరిమిత వేగంతో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలనే సంకల్పంతో వాహనదారులు ప్రయాణించాలని ఆయన సూచించారు .ఆ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుళ్లు శివరాం, శివరామకృష్ణ, ప్రతాపరెడ్డి, హోంగార్డు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

